తెల్లరాయి అక్రమ తవ్వకాలపై రెవెన్యూ అధికారులు దాడులు

హిటాచి , జెసిబి స్వాధీనం.

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - బాలాయపల్లి : తెల్లరాయి అక్రమార్కులు మండలములోని నాయుడు చెరువు కండ్రిగ గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఒకరు జెసిబి,మరోకరు హిటాచి తో తవ్వుతుండగా సోమవారం సుమారు 7గంటల ప్రాంతంలో దాడులు నిర్వహించి జేసీబీ, హిటాచి ని స్వాధీనం చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలాయపల్లి మండల తాహసిల్దార్ శ్రీనివాసులు కథనం మేరకు ప్రభుత్వ భూముల్లో హిటాచి , జెసిబి సహకారంతో తెల్లరాయి తవ్వుతున్నారని సమాచారం రావడం వల్ల తాము దాడులు చేయగా అక్రమంగా తెల్లరాయి తవ్వుతున్న వాహనాలను స్వాధీన పరుచుకొని పోలీసులకు అప్ప చెప్పడం జరిగిందని తెలియ జేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా మండలంలో ఎక్కడైనా తెల్ల రాయిను తవ్వుతున్నట్టు తమ దృష్టికి వస్తే వారి పైన క్రిమినల్ కేస్ నమోదు చేయడం తో పాటు కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు . అయితే ఇందులో కొసమెరుపు ఏమిటంటే వాహనాలు స్వాధీనం చేసుకొని 24గంటలు గడుస్తున్న ఇప్పటివరకు ఆ వాహనాలు ఎవ్వరివో అధికారులు కు తెలియకపోవడం ఇప్పటివరకు కేసులు నమోదు చేయకపోవడం సీజ్ చేసిన వాహనాలు ను గ్రామం లోనే ఉంచడం పలు అనుమానాలకు తావిస్తుంది అని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.ఈ దాడుల్లో రెవిన్యూ ఇన్ స్పెక్టర్ పూర్ణ, వీఆర్ ఓ, తదితరులు ఉన్నారు.

శివయ్య సేవలో తెలంగాణ సీఎం కేసీఆర్ సతీమణి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సతీమణి కె.శోభారావు దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కుటుంబ సభ్యులు, ఆలయ అధికారులు ఈమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఆయన తనయులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి సతీమణి శ్రీవాణి, కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి, కుమారుడు బియ్యపు ఆకర్షరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదలకు చర్చిలో ప్రార్ధనలు

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయించారని ఆయన త్వరగా విడుదల కావాలని చర్చిలో ప్రార్థనలో నిర్వహిస్తున్నామని గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. మంగళవారం గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు గ్రామ చర్చిలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, టిడిపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి త్వరగా విడుదల కావాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేశారని ఆయనపై కక్షతో అక్రమంగా అరెస్టు చేయించారని తెలిపారు ఆయన త్వరగా విడుదల కావాలని ప్రభువు వద్ద ప్రార్థనలు నిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రజలందరూ మాజీ ముఖ్యమంత్రి విడుదల కావాలని వారి వారి పద్ధతుల్లో భగవంతుడిని ప్రార్థించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రార్థనలో నాయకులు బిల్లు చెంచురామయ్య, వెంకటేశ్వరరాజు, ఎండీ. అబ్దుల్ రహీం, మట్టం శ్రావణి, మురళి, పెంచలయ్య, ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం బొజ్జల సుధీర్ పూజలు

1,008 కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నైపుణ్యాభివృద్ధి కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు వెంటనే విముక్తి కలగాలని వేడుకుంటూ ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మంగళవారం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బిక్షాల గాలిగోపురం వద్ద తెలుగుదేశం శ్రేణులతో కలసి 1,008 కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధిలో ఒక పైసా అవినీతి జరగక పోయినా రాజకీయ కక్షతో చంద్రబాబునాయుడుపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపారన్నారు. చంద్రబాబు హయాంలో అభివృద్ధి తప్ప... అవినీతి ఎక్కడా జరగలేదన్నారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు జైలు నుంచి బయటకు వస్తారన్నారు. చంద్రన్న చల్లని పాలన మళ్లీ రావాలని... అందుకు ప్రజలందరూ సహకరించాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దశరథాచారి, కాసరం రమేష్, మిన్నల రవి, వజ్రం కిషోర్, సిద్ధులయ్య, ఆర్ముగం, అస్మత్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మానసిక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని మహిళా అధ్యయన కేంద్రం మరియు శాఖ తరపున ప్రపంచ మానసిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హ్యూమానిటీస్ బ్లాక్ నందు సెమినార్ హాల్లో ప్రొఫెసర్. కె. అనురాధ, డీన్ ఆధ్వర్యంలో 10-10- 2023వ తేదీన ఘనంగా వేడుకలు జరిగాయి. కె. మంజుల ప్రాజెక్ట్ డైరెక్టర్ ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్.కె.అనురాధ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. కే.మంజుల మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం దినోత్సవం థీమ్ గురించి వివరించారు. కౌన్సిలర్‌గా ఆమె కొన్ని అనుభవాలను సోదాహరణంగా వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీ కార్యక్రమంలో వీడియో, పోస్టర్ ప్రజెంటేషన్, స్కిట్ వంటి వాటిలో విశ్వవిద్యాలయ విద్యార్థినులు పాల్గొన్నారు. వీరికి బహుమతి మరియు ప్రశంసా పత్రాలను బహుకరించారు. ప్రొఫెసర్ విద్యావతి, ఫార్మసీ శాఖ, ప్రొఫెసర్. నిర్మల,ఇంగ్లీషు శాఖ నుంచి న్యాయాధిపతులుగా వ్యవహరించారు.డాక్టర్. పి. నీరజ మరియు కె మంజుల ప్రాజెక్ట్ డారెక్టర్, ఎస్జీఓ, మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నారాయణవనం :నారాయణవనం మండల కేంద్రంలోని నారాయణవనం స్థానిక భీమన చెరువు గ్రామంలో క్రిస్టియన్ ట్రస్ట్ డైరెక్టర్. పాల్ రంగనాథం డబ్ల్యు బిఎన్ స్కూల్ చెన్నై వారు ఆధ్వర్యంలో భీమునిచెరువు గ్రామ సచివాలయ పరిధిలో తాగునీటి బోర్ ను మినీ ట్యాంక్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పట్ల ఆసక్తి కలిగి ప్రజలను మంచి మార్గం నడిపిస్తూ యేసు ప్రభువు వాగ్దానాల్ని ప్రజలకు చెప్తూ మంచి మార్గంలో ప్రజలను నడిపిస్తూ ఈరోజు ప్రజలకు అత్యవసరమైన తాగునీటి బోరును మినీ ట్యాంక్ ను చర్చ్ ఆఫ్ క్రిస్ట్ క్రిస్టియన్ మిషన్ ద్వారా లక్ష యాభై వేలు రూపాయలతో డైరెక్టర్. పాల్ రంగనాథం ప్రజలకు అందించడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్. సర్పంచ్ మురుగేష్. క్రిస్టియన్ మిషన్ డైరెక్టర్ పాల్ రంగనాథం. రూత్ వెల్సన్ మిస్టిన్ జైక్.సి వేలాయుధం. సి హెచ్. రాబర్ట్.గ్రామస్తులు పాల్గొన్నారు

చంద్రబాబు కోసం టిడిపి నేతల ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: ఆరేటమ్మ ఆలయంలో పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.చంద్రబాబు నాయుడు నిర్దోషిగా త్వరగా జైలునుంచి బయటికి రావాలని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 101కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు జి.జీవరత్నం నాయుడు, ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్ మాట్లాడుతూ చంద్రబాబు పై రాజకీయ కక్షతోనే తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఆర్.యుగంధర్, జనసేన నాయకులు గోపీ రాయల్, క్రిష్ణయ్య, చిత్తూరు పార్లమెంటు టీఎన్టీయూసీ అధ్యక్షుడు ఆర్.మాధవ నాయుడు, రాష్ట్ర టీడీపీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఖాజాపీర్, తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ డి.జి.ధనపాల్, బీసీ సాధికార సమితి సభ్యులు ఎం.వి.అన్సు, తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు శ్రీరామ్ పుత్తూరు రూరల్ మండల మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్ యూనిట్ ఇన్చార్జి ప్రసాద్ నాయుడు టీడీపీ నాయకులు కుమార్, ప్రకాష్, మోహన్, సోము, క్రిష్ణకుమార్ అశోక్ లక్ష్మణాచ్చారి భాస్కర్ అంకయ్య హమీద్ బాషా కరీం, శ్రీనివాసులు ప్రసాద్ నాగరత్నమ్మ, శంకరాచ్చారి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో విద్యాశాఖ అధికారులు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు

వంద శాతం జిఈఆర్ ఎన్రోల్మెంట్ కు కృషి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : క్షేత్రస్థాయిలో 5 నుండి 18 సం.ల లోపు బడి ఈడు బాల బాలికల వివరాలు ఆధార్ నమోదుతో ఖచ్చితత్వం తో ఆన్లైన్లో శత శాతం నమోదు చేయాలని, జిఈఆర్ వందశాతం ఉండేలా మండల విద్యాశాఖ అధికారులు, ఇంటర్మీడియేట్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే నివేదిక పై, బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు, విద్యార్థుల సమాచారం 100 శాతం ఆధార్ అనుసంధానంతో ఆన్లైన్లో నమోదు చేయడానికి జిల్లా విద్యా శాఖ అధికారి, ఇంటర్మీడియేట్ అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి వారితో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచే దిశగా సంబంధిత అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఇంకనూ బడిలో చేరని, నమోదు కాని, సర్వే రిపోర్ట్ కు చైల్డ్ ఇన్ఫో ఆన్లైన్ వివరాలకు వ్యత్యాసం లేకుండా నిజంగా బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పించేలా, డూప్లికేట్ ఎంట్రీ లు లేకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఇందు కొరకు క్షేత్రస్థాయిలో డిఎల్డిఓలు మండలాలకు వెళ్లి అక్కడే సంబంధిత ఎంపిడిఓలు, ఎంఈఓ లు, వెల్ఫేర్ అసిస్టెంట్ లకు విద్యార్థుల సమాచారం యాక్టివ్, రీటేక్, వలస తదితర వివరాలు అప్డేట్ కొరకు ఆన్ హ్యాండ్ శిక్షణ ఇవ్వాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులు వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లను సమన్వయం చేసుకొని జి ఈఆర్ 100% జరిగేలా చూడాలని తెలిపారు. జి ఈఆర్ సర్వే పూర్తయిన తర్వాత ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, అందులో పదవ తరగతి పాస్ అయి, ఇంటర్మీడియట్ జాయిన్ అయిన పిల్లలు, ఇంటర్ పూర్తి అయిన విద్యార్థుల వివరాల అప్డేట్, పాఠశాలలో కళాశాలలో చేరిన పిల్లల వివరాలను, వలసపోయిన విద్యార్థులను గుర్తించి వారి వివరాలను సంబంధిత పాఠశాల కళాశాల యాజమాన్యాలు 100 శాతం చైల్డ్ ఇన్ఫో పోర్టల్ లో నమోదు చేయాలనీ అన్నారు. ప్రతి బడి ఈడు పిల్లవాడు బడిలో ఉండేలా అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు.డి ఎల్డి ఓ వివరిస్తూ సర్వే పూర్తి అయిన తర్వాత కూడా ఏమైనా పొరపాట్లు ఉంటే మళ్లీ వాలంటీర్ల యాప్‌లో రీ సర్వే చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. జిఈఆర్ నమోదు ప్రక్రియ ను వెల్ఫేర్ అసిస్టెంట్లు బాధ్యతగా తీసుకొని పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్, ఇంటర్మీడియేట్ అధికారులు, డిఎల్డిఓ సుశీలా దేవి, వాణి, ఆదిశేషా రెడ్డి సర్వ శిక్ష అభియాన్ అధికారులు, ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికలతో ఉపాధి హామీని సద్వినియోగం చేసుకుందాం

సమావేశంలో అధికారుల సూచనలు -సమావేశనికి ప్రజా ప్రతినిధులు గైర్హాజరు.

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబందించి,సమావేశం నిర్వహించారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం,ఈఓపిఆర్డి విజయ భాస్కర్,ఏపీఓ భాస్కరయ్య,జేఈ లు ముఖ్యులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్కా ప్రణాళిక రూపొందించి ఈ కార్యక్రమంను సద్వినియోగం పంచాయతీ అధికారులకు,క్షేత్ర స్థాయి సహాయకులకు సూచించారు.సమాచారం అందించినప్పటికి కొందరు ప్రజాప్రతినిధులు,సచివాలయం సిబ్బంది,గైర్హాజరు కావడం పై ఆవేదన చెందారు.గ్రామ సభ రిజిస్టర్ ద్వారా నమోదు అయిన పనులు మాత్రమే ఆమోదం పొందుటకు అవకాశం ఉందని అన్నారు.లేబర్ బడ్జెట్ ను అనుసరించి ఉండే విధంగా పనులు గుర్తించి ఆమోదం పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి పనిని కూడా నమోదు చేయాల్సిన అవసరం ఉంది. పనిని కూడా సీజన్ ను బట్టి పనిలో ప్రణాళిక రూపొందిచాలని సూచించారు.ఉపాధి కూలీలలకు ఏ కాలం లో నైనా పని కల్పించే విధంగా చూసుకోవసిన భాద్యత ను గుర్తేరిగి పని చేయాలని తెలిపారు.ఇష్టం వచ్చినంత ఎస్టిమేట్లు వేయకుండా,అవసరం ఐన మేరకు,పరిస్థితిని బట్టి పనులు రూపొందించే విధంగా చూసుకోవాలని తెలిపారు. రైతులు పొలాలకు మన్ను తీసుకెళ్ళాలి అనుకుంటే, రవాణా చార్జీలు రైతులు భరించుకుంటే అలాంటి వాటిని ఆమోదం పొందే అవకాశం ఉందన్నారు.పంచాయతీ అధికారులు కూడా ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అందరూ సమన్వయముతో పనులు చేసుకోవాలన్నారు.రోడ్డుకు ఇరువైపులా మట్టి తీసి రోడ్డుకు వేయడం వంటి పనులు చూసుకుని చేసుకోవడం మంచిదని తెలిపారు.కొన్నిప్రాంతాల్లో గ్రామ సభను నిర్వహించడం పై అవగాహన పెంచుకోవాలని సూచించారు.రైతులు దగ్గర నుంచి,ప్రజా ప్రతినిధులనుంచి సలహాలు,సూచనలు తీసుకుని నడిపించాలని కోరారు.గ్రామ సభలో వచ్చిన కొన్ని సమస్యలును కూడా ఈ ఉపాధి హామీ పనుల ద్వారా సద్వినియోగం చేసుకోవచ్చు అన్నారు. క్షేత్రసహాయకులు,క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మేజర్ పంచాయతీ ఈఓ బసిరెడ్డి,పలువురు పంచాయతీ కార్యదర్శులు,ఎఫ్ఏలు,ఈఏలు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

విశాలాంధ్ర-వాకాడు: మండల పరిధిలోని తీర ప్రాంత గ్రామమైన వల్లమేడు మండల పరిషత్ ప్రాథమిక కొన్నత పాఠశాల నందు 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు తరగతుల వారీగా విద్యార్థుల సంఖ్య 67 మంది కలిగి ఉన్నారు,అయితే ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల మేరకు 1- 19 వారీగా విద్యార్థులకు ఆ పాఠశాలలో ఒక ప్రధానోపాధ్యాయుడిని ముగ్గురు ఉపాధ్యాయులు నియామకం కలిగి ఉండాలి అయితే నేడు ఈ పాఠశాలలో మాత్రం ఒక ప్రధానోపాధ్యాయులు ఒక ఉపాధ్యాయుని మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు అయితే ప్రధానోపాధ్యాయులు పాఠశాల కార్యనిర్వహణ పాఠశాల పర్యవేక్షణ మధ్యాహ్న భోజనం విద్యార్థులు హాజరు విధులు నందు కార్యచరణ రికార్డులు పాఠశాల సమాచార నివేదికను అధికారులకు పంపుటకు కాలయవ్వది ఎక్కువ జరుగును తగిన ఒకటో తరగతి నుండి 8వ తరగతి లకు దాదాపు 40 సబ్జెక్టులు మధ్య తరగతులన్నీ బోధన పాఠ్యంశాల వారీగా చెప్పటకు ఒక ఉపాధ్యాయుని మీద అధిక భారం ఉపాధ్యాయునికి గుదిబండగా ఉండటం వల్ల తరగతుల వారీగా బోధన పాఠ్య ప్రణాళికల ప్రకారం జరగటం లేదని అందుకు కారణం ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు తరగతికి తగిన విధంగా విద్యలో పురోగతి లేదని విద్యార్థుల తండ్రులు ఆవేదన వ్యక్త చేస్తున్నారు గతంలో పాఠశాలలో సంపూర్ణ స్థాయిలో ఉపాధ్యాయులు ఉండటంతో విద్యార్థుల సంఖ్య 80 నుంచి 100 మధ్యలో విద్యార్థుల ప్రగతి పాఠశాల పురోగతిలో ఉండేది అయితే ఉపాధ్యాయుల కొరత వలన విద్యార్థుల వెనుకబాటు తనాన్ని గుర్తించిన తల్లిదండ్రులు తమ పిల్లలను బయటి ప్రాంతాల పాఠశాలలో చేర్పించుకోవడం జరుగుతుందని ఇలాగే కొనసాగితే ఈ పాఠశాల ఉనికిని కోల్పోతుందని ప్రాథమిక స్థాయిలోనే ఈ పోటీ విద్యా ప్రపంచంలో పేద బిడ్డలు భవిష్యత్తు కాలరాయబడుతుందని గ్రామస్తులు కూడా ఆవేదనను వ్యక్త చేస్తున్నారు అయితే నేడు ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమంతో పాఠశాలలో భౌతిక వనరులు సమకూర్చి భవనాలను మెరుగుపరిచి మంచి పౌష్టిక ఆహారం ఇన్ని వసతులు కల్పించిన ప్రభుత్వం ఈ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న గిరిజన,హరిజన పేద పిల్లలను ప్రతిభావంతులైన విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి విద్యార్థుల సంఖ్య ప్రకారం ఉపాధ్యాయ నియామకం జరగలేదనీ విద్యార్థులకు ప్రభుత్వం మంచి భవిష్యత్తును అందించడంపై జిల్లా కలెక్టర్ మరియు డీఈవో చొరవ తీసుకొని పిల్లల భవిష్యత్తుకు న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుకుంటున్నారు.

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు

- టీటీడీలోని అన్ని విభాగాల సమన్వయంతో భక్తులకు సేవలు - ప్రభుత్వపరంగా పూర్తి సహకారం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 15 నుంచి 23వ తేదీ వరకు భారీ ఏర్పాట్లతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డితో కలిసి ఈవో బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, అక్టోబరు 14వ తేదీ అంకురార్పణంతో ప్రారంభం కానున్న ఈ ఉత్సవాలకు టీటీడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన చెప్పారు. అక్టోబరు 19న గరుడసేవ, 20న పుష్పక విమానం, 22న స్వర్ణరథం, అక్టోబర్ 23న చక్రస్నానం నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో వయోవృద్ధులు, దివ్యాంగులు, సంవత్సరం లోపు చిన్నపిల్లల తల్లిదండ్రుల ప్రత్యేక ప్రవేశ దర్శనాలను రద్దు చేసినట్లు ఈవో చెప్పారు. అక్టోబర్ 19న గరుడసేవ సందర్భంగా ఆ రోజు ద్విచక్ర వాహనాలను అనుమతించరన్నారు. గరుడసేవనాడు గరుడ వాహనాన్ని వీక్షించేందుకు ముందు రోజు రాత్రి నుండే అసంఖ్యాకంగా భక్తులు గ్యాలరీలలో వేచి ఉంటారన్నారు. కావున భక్తుల సౌకర్యార్థం గరుడ వాహనాన్ని ముందుగా ప్రారంభించేందుకు సాధ్య సాధ్యాలను అర్చకులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ కూడా మీడియాతో మాట్లాడుతూ, నవరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించడానికి టీటీడీతో సమన్వయం చేసుకొని అన్ని ప్రభుత్వ విభాగాలు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అంతకుముందు ఈవో విభాగాల వారీగా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, సిఈ నాగేశ్వరరావు, ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డి, టీటీడీ, జిల్లా యంత్రాంగం, పోలీసు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

పెంకాక్ సిలాట్ క్రీడలో స్వర్ణ పతకాలు సాదించిన డిగ్రీ విద్యార్థులు

విశాలాంధ్ర - కార్వేటనగరం: కేరళ లోని త్రివేంద్రం జిమ్మీజార్జ్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల ఒకటవ తేదీ నుంచి 3 వరకు నిర్వహించిన పెంకాక్ సిలాట్ సౌత్ జోన్ చాంపియన్ షిప్ లో కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలురెడ్డి అన్నారు. మంగళవారం స్వరణ పతకాలను అందుకున్న విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించే విద్యార్థులకు కళాశాల చేయూతనందించి ప్రోత్సాహిస్తుందన్నారు. తమ కళాశాలలో బీఎస్సీ (కంప్యూటర్ సైన్సు) మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.గౌతమ్.డి. లోకేష్లు కేరళ నందు జరిగిన సౌత్ జోన్ చాంపియన్షిప్ నందు పాల్గొన్న స్వర్ణ పతకాలను సాధించి కళాశాల ప్రతిభ చాటారని వారిని ప్రతి విద్యార్థిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య అధ్యాపకులు జోగిప్రసాద్, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సీఎస్ లత, అధ్యాపకులు లావణ్య పలువురు ఉన్నారు.

అప్పలాయగుంటలో పవిత్రోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, అర్చన నిర్వహించారు. ఆ తరువాత యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ఠ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణ భట్టార్ తిప్పయాచార్యులు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

అందరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం లక్ష్యం

విశాలాంధ్ర -కార్వేటినగరం: ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమ్ డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి అన్నారు. మంగళవారం కార్వేటినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచి ధనంజయ వర్మ, ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంట్లోని రోగుల వివరాలను సేకరించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయాలని సూచించారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ చూసుకోవాలని తెలిపారు. పేదల కోసమే ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఎంపీపీ లతబాలాజీ తెలిపారు.105 రకాల మందులు ఇష్టంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కంటి చూపు లేని వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్నం ప్రభాకర్ రెడ్డి, వైద్య అధికారులు యూసఫ్,హేమశ్రీ,మురళి శివరాం, పంచాయతీ ఈవో మణి, సెల్వి, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, బిల్ కలెక్టర్ హరికృష్ణ, సచివాలయ సిబ్బంది గోపి వార్డు సభ్యులు దొరబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్ట్‌కు నిరసనగా 28 వ రోజు

విశాలాంధ్ర -తిరుపతి : జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్ కు నిరసనగా 28 వ రోజు తిరుపతి నియోజకవర్గ ఇంచార్జీ మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో ఉదయం 10:30 గంటలకు పరుపర్తి సూపర్ మార్కెట్ వద్ద ఉన్న కాళీకమ్మ గుడి దగ్గర అర్చన మరియు పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తదుపరి గాలివీధి మసీదు దగ్గర ముస్లిం సోదర సోదరిమనులతో కలసి ప్రార్థన చేశారు. తదుపరి పాత మీటర్నిటీ హాస్పిటల్ రోడ్డు నందు ఉన్న చర్చి నందు ప్రార్ధన జరిపి అనంతరం కాండిల్స్ వెలిగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహాయాదవ్ గారు మాట్లాడుతూ... కార్పొరేటర్,తిరుపతి నగర కమిటీ, నగర అనుభంద కమిటీ నాయకులు, కార్పొరేటర్, రాష్ట్ర, జిల్లా, మహిళా, విద్యార్థి, అనుబంధ నాయకులు పాల్గొని జయప్రదం చేసారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరం: ఎంపీడీవో

విశాలాంధ్ర - వెంకటగిరి : ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు ఒక వరం అని వెంకటగిరి మండల ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు మంగళవారం పాపం అంబాపురం అమ్మపాలెం తెలిపారు. ఏర్పాటు చేసిన ఈరోజు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం విధానాన్నివైద్యులని,ఏ.ఎన్.యమ్ లని, సచివాలయం సిబ్బందిని అడిగి తెలుసుకొని రాబోవు జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు గురించి పలు సూచనలు ఇచ్చారు.జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ప్రజలు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా స్పెషలిస్ట్ వైద్యుల సేవలను పొందుతున్నారన్నారు. డాక్టర్లు సూచించిన మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఎంతమందికి ఉచిత వైద్య పరీక్షలు మరియు ఉచిత మందులు పంపిణీ చేశారనివైద్యులను,ఏ.ఎన్.యమ్ లను మరియు సచివాలయం సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వై పల్లవి సిబిఎస్ రెడ్డి ప్రసాద్ శ్వేత ధనుంజయ నారాయణమ్మ పీఎంఓపి డి యల్ డి వో వాణి మొత్తం 52 ఆయుష్మాన్ భారత్ కార్డులు మంజూరు కాగా వాటిలో 15 పంపిణీ చేశారు.

రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్టు

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాజకీయ కక్షతోనే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరెస్టు చేయించారని ఆపార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. తొట్టంబేడు మండలం పొయ్య, పొయ్యకొత్తూరు గ్రామాల్లో మంగళవారం 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు. స్థానికులు ఇతనికి ఘనస్వాగతం పలికారు. బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును గురించి ప్రజలకు వివరించారు. చంద్రబాబుకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అక్రమ కేసులు పెట్టించారన్నారు. ప్రజలందరూ చంద్రబాబుకు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఇక చంద్రబాబు కోసం వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, మునిరాజా నాయుడు, ప్రతాప్ రెడ్డి, వివేక్ నాయుడు, విజయ్ నాయుడు, శంకర్, గుర్రప్ప, కమలనాథ్, రాజేష్, మురళి, భాస్కరయ్య, చెంచయ్య పాల్గొన్నారు.

సబ్‌ఎడిటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్‌ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్

విశాలాంధ్ర దినపత్రిక

9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.

సెల్: 94909 52129

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

పాలకలలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - ఐరాల : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయడమే ముఖ్య లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐరాల మండలం పొలకల సచివాలయం 2 పరిధిలోని గ్రామస్తులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొలకల నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో ఆర్ డి కుసుమ కుమారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించడమే జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ సీట్, రెఫెరల్ కౌంటర్ల ను ఏర్పాటుచేసి, అలాగే బిపి, షుగర్, పరీక్షలు వంటివి నిర్వహించారు. వైద్య నిపుణులు డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు ద్వారా కంటి శిబిరాలను ఏర్పాటు చేసి ఉచిత కంటి అద్దాలను అందజేయడం జరిగింది. జగనన్న ల్యాబ్ టెస్టింగ్, ఆరోగ్యశ్రీ, మందుల కౌంటర్, ఐసిడిఎస్ కౌంటర్, రక్తవిహీనత లోపాల పోషణ నివారణ, పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు, ఈవో ఆర్‌డిఆర్ డి కుసుమకుమారి, ఏబీఎన్ సంధ్యారాణి, ఈవో చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి శరన్ తేజ, సర్పంచ్ వసంత, ఎంపీటీసీ విద్యాసాగర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు టెరిన్ రెడ్డి, శేషాద్రి, సచివాలయం కన్వీనర్లు భాస్కరరావు, సురేందర్ రెడ్డి , వేణుగోపాల్ నాయుడు, జ్యోతి రెడ్డి, గ్రామ వాలంటీర్లు, అంగన్వాడీ వర్కర్లు, హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి డాక్టర్ పూర్ణ లత, డాక్టర్ శరవణ శ్రీనివాస్, డాక్టర్ యశ్వంత్ కుమార్, డాక్టర్ పావని చంద్ర , డాక్టర్ అరుణ, డాక్టర్ సిహెచ్‌ఓ సుగుణవతి, ఎల్డిసి ఉమాపతి, సూపర్వైజర్ చిన్నమ్మ, పీఎంఓఓ హరిప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్ బాబు, ఎమ్మెల్ .హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈవో

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం సోమల లోని ప్రాథమిక పాఠశాల ను మంగళవారం ఎం.ఈ.ఓ.శ్రీరాములు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో పాఠశాలలో పిల్లల యొక్క హాజరు పట్టికను పరిశీలించారు. సమయపాలన పాటించాలని అధ్యాపకుల కు సూచించారు. పిల్లలు కు పాఠాలు అర్థమయ్యే బోధనలో బోధించాలని సూచించారు. అలాగే మధ్యాహ్నం భోజనాలను పరిశీలించారు. పరిశుభ్రత కలిగిన ఆహారం ను విద్యార్థులకు అందించలని కోరారు.

నేడు దిగుపోకలవారిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:-నేడు పులిచెర్ల మండలం దిగువ పోకల వారి పల్లెలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ పోకల ఉమాదేవి, ఎంపీటీసీ పోకల చంద్ర తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు కందూరు విద్యార్థులు

విశాలాంధ్ర - సోమల: సోమల మండలంలోని కందూరు ఉన్నత పాటశాల లో 9 వతరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఫైద, హెమశ్రీ ,సాయి, మణికంటలు 9 వ తేదీన నగరి మండలం ఏకాంబర కుప్పంలో జరిగిన అండర్ 14 త్రో బాల్ పోటీల లో చిత్తూరు జిల్లా త్రో బాల్ టీమ్ కు ఎంపిక కాబడినట్లు ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకటప్ప తెలిపారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో నంద్యాల లో జరుగు పోటీలలో పై విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ క్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్నబ్బ మరియు అధ్యాపకులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనాలను తనిఖీ

విశాలాంధ్ర-కార్వేటినగరం :కార్వేటినగరం డైట్ ఆదర్శ పాఠశాలను మంగళవారం ఎంపీపీ లతబాలాజీ మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి భోజనం చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు సమయానికి వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లోని కొన్ని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విమల,విజయలక్ష్మి, నాగరాజు,రామ్మూర్తి, వెంకటేష్,విద్యార్థులు ఉన్నారు.

జగనన్న సురక్షతోనే ఇంటి వద్దకే మెరుగైన వైద్యం

విశాలాంధ్ర -పులిచెర్ల- కల్లూరు:- జగనన్న సురక్ష తోనే ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే మెరుగైన వైద్యం అందుతున్నదని టీటీడీ మాజీ పాలక మండల సభ్యులు పోకల అశోక్ కుమార్, ఎంపీపీ సురేంద్రనాథ్ రెడ్డి అన్నారు .పులిచెర్ల మండలం వెంకట దాసరి పల్లెలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు నాదముని రెడ్డి, వైస్ ఎంపీపీ రాశి ప్రసాద్, సర్పంచ్ లక్ష్మీ దామోదర్, ఎంపీటీసీ పోకల చంద్ర , వైద్యాధికారులు జానకిరావు, షమామ రెహమాన్, వినాయకం,వైసిపి నాయకులు గోవిందరెడ్డి, దాము, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, చంగల్ రాయలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, రమాదేవి, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి కుటుంబానికి వినాయక స్వామి

మహాప్రసాదాన్ని అందజేసిన శైలజ చరణ్ రెడ్డి దంపతులు

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 21 రోజులు నైవేద్యంగా పెట్టిన 21 కేజీల లడ్డు మహా ప్రసాదాన్ని1,28,000 రూపాయలకు అగరంపల్లి అగరంపల్లి చరణ్ రెడ్డి దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి కుటుంబానికి ఈ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజనల్ చైర్ పర్సన్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ మళ్ళీ సీఎం జగన్ మోహన్ రెడ్డి 175 సీట్లతో 2024 లో గెలవాలని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్ జగన్నాథరెడ్డి, సురేష్ రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పలమనేరు: విజయవాడలోని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగృహమునందు మంగళవారం అద్వాన్సుగా పుష్పగుచ్ఛంతో జన్మదిన శుభాకాంక్షలను చిత్తూరు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, తుర్లపల్లి సర్పంచ్ మురళి, క్యూడిఎస్ రాజేష్ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా బోయకొండ మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు నియోజక వర్గంలో అందరి ఆదర్శ నాయకుడు పురాతన ఆలయాల అభివృద్ధి నేత పేద బడుగు బలహీన వర్గాలకు నేనున్నానంటూ భరోసా ఇచ్చే నేత ఎందరో అనాథలకు ప్రత్యేక వివాహాలు చేసే బోయకొండ మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్కే వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను తిరుపతిలోని అభయ క్షేత్రం అనాథ ఆశ్రమంలో అనాథ పిల్లల నడుమ ఘనంగా జరుపుకోవడం జరిగింది ఆశ్రమంలో ఉన్న అనాథ పిల్లలందరికీ అన్నదానం తో పాటు వస్త్రాలు వారికి బెడ్ షీట్లు ఎస్.కె వెంకటరమణారెడ్డి వారి సతీమణి ఎస్కే రతీదేవి పంపిణీ చేశారు. ఈ అభయ క్షేత్రం అనాథాశ్రమానికి నేను బ్రతికున్నంత వరకు నా వంతు సహాయ సహకారాలు అందించి జీవితకాలం తోడుంటానన్నారు. జన్మదిన వేడుకలకు విచ్చేసినటువంటి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టి ఎన్ టి యు సి నాయకులు జల్లి మనోహర్ టిడిపి రైతు నాయకులు సోమల సురేష్ మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్ ఎటు వాకిలి సోమనాథ్ రెడ్డి జగదీష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు మెప్మా అక్రమాలపై విచారణ చేపట్టాలి

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు

విశాలాంధ్ర -చిత్తూరు:చిత్తూరు నగరపాలక సంస్థ కు సంబంధించిన మెప్మా పరిధిలో చోటు చేసుకుంటున్నా అక్రమాలపై నగరపాలక సంస్థ కమిషనర్ విచారణ చేపట్టాలని సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. రిసోర్స్ పర్సన్స్ , కమ్యూనిటీ ఆర్గనైజర్లు సిటీ మిషన్ మేనేజర్ లు నగరపాలక సంస్థ పరిధిలో డ్వాక్రా గ్రూపులను పర్యవేక్షిస్తుంటారు డ్వాక్ర గ్రూపు మహిళలకు బ్యాంకు ద్వారా రుణం పొందాలంటే రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్, సిటీ మిషన్ మేనేజర్ వీరి సహకారం అవసరం ఉన్నది. ఇలాంటి సందర్భాల్లో డ్వాక్రా మహిళా గ్రూప్ సభ్యులు బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలంటే వారికి ఎంతో కొంత ఇవ్వాల్సిందే లేకపోతే ఏదో ఒక సాకు చెప్పి గ్రూపుల పైన తప్పుడు సమాచారం అధికారులకు చెప్పి రుణాలను ఆపేస్తున్నట్లు ఆపేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై మహిళ గ్రూప్ లీడర్లు వారిని ప్రశ్నిస్తే ఏదో ఒక సాకు చెప్పి గ్రూపుల పైన తప్పుడు సమాచారం అందించి నిలిపివేస్తారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి కూడా భయపడతారు. ప్రతి నెల గ్రూప్ సమావేశాలు జరిగేటప్పుడు రుణాలు పొందేటప్పుడల్లా వారికి ఎంతో కొంత డబ్బులు ముట్ట చెప్పాల్సిందే అలాగే చిత్తూరు ఎమ్మెస్సార్ కాంప్లెక్స్ లోని "ఈ సేవ కేంద్రం" లో మహిళా గ్రూపులతో సూపర్ మార్కెట్ ఒకటి పెట్టి అందులోని సరుకులను ప్రతి డ్వాక్రా గ్రూపులు తీసుకోవాలనే నిబంధనలు షరతులు పెట్టారు. అక్కడి రేట్లు కు ఓపెన్ మార్కెట్కు లోని రేట్లుకు కూడా వ్యత్యాసంగా ఉన్నట్టు తెలుస్తున్నది. చిత్తూరు మెప్మా లో జరుగుతున్న దందాల పైన ,సూపర్ మార్కెట్ పైన కూడా విచారణ చేపట్టి అవకతవకలకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఏనుగుల నుంచి రక్షణ కల్పించాలి

గిరిజన ప్రాంతాల సమస్యలను పరిష్కరించాలి:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా వ్యాప్తంగా గిరిజనులు ఉన్న ప్రాంతాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని, గంగవరం మండలం కుయ్యవంకలో ఉంటున్న గిరిజనులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గిరిజనుల సమస్యల, వాటి పరిష్కారం పై అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంగవరం మండలం లోని కుయ్య వంక లో నివసిస్తున్న 18 మందికి సంబంధించి నివాస స్థలాలను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోఎక్కువగా ఏనుగులు సంచరిస్తున్నందున వారికి భద్రత ఉండేలా ఆ కాలనీ చుట్టూ కందకం ఏర్పాటు చేసేందుకు ట్రై కార్ నుంచి అనుమతి పొందు తామని అన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతం లో 15 మంది గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వడం జరిగిందని దానికి సంబంధించి హద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు. పలమనేరు సమీపం లోని సాంబార్ పూర్ గ్రామానికి రోడ్డు ఏర్పాటుకు సంబంధించి 0.95 హెక్టార్ల భూమిని ఇచ్చేందుకు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దేవళంపేట జగమర్ల రోడ్డు, వెదురుకుప్పం మండలంలో నక్కలపల్లి వద్ద రోడ్డు, పలమనేరు మండలంలో దొడ్డిపల్లి ఎస్టీ కాలనీకి సంబంధించి రోడ్డు సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏవైనా రోడ్లు 1980 కి ముందు ఏర్పడి ఉంటే, ఈ ప్రాంతాలు గిరిజన ఆవాస ప్రాంతాలుగా ఉంటే వారికి వెంటనే ఇవ్వడాని కి అనుమతికోసం ప్రతిపాదన పంపామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు,జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ రాజశేఖర్, వీరితో సభ్యులు బైరెడ్డిపల్లి, వెదురు కుప్పం జెడ్పిటిసి లు కేశవులు,సుకుమార్, ఆర్డీఓ లు రేణుక, శివయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ ప్రసన్న, కిరణ్మయి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పొంచివున్న ప్రమాదం..!!

గ్రామ సచివాలయం ముందు గోతులు- ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రభుత్వ భవన నిర్మాణాల ముందు గోతులు లేకుండా చూడాలని జిల్లా పాలనాధికారి క్షేత్ర స్థాయి అధికారులకు పదే పదే ఆదేశాలు ఉన్న కొన్ని చోట్ల ఆచరణ లో పెట్టలేదు.గతంలో యాదమరి మండలం లో భవన నిర్మాణాల ముందు నీటి గుంతలో పడి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన తెలిసిందే.అప్పటి నుంచి అలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని హెచ్చరికలు జారీ చేశారు.అయితే కొన్ని చోట్ల స్థానిక అధికార యంత్రాంగం ఆదిశగా అడుగులు వెయ్యలేదు. ఇందుకు ఉదాహరణ గా మండలంలోని పెరుమాళ్ళపల్లి లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న గ్రామసచివాలయం ముందు ఏర్పాటు చేసిన గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి.ఒక గుంత నీటితో నిండి ఉండగా మరో రెండు లోతైన గుంతలు ఖాళీగా ఉన్నాయి. వీటిని మరుగుదొడ్లు, తాగునీరు కోసం సచివాలయ భవనం ముందు భాగం లో ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సచివాలయ నిర్మాణం వెదురుకుప్పం చిత్తూరు ప్రధాన రహదారి కి పక్కనే ఉండడం గమనార్హం.అయితే గుంతలు పై మూతలు పెట్టి పొంచివున్న ప్రమాదం లేకుండా చూడాల్సివుంది.ఇదే విషయమై ఈఓ అండ్ పిఆర్డీ పురుషోత్తం వివరణ కోరగా తక్షణం గోతులపై మూతలు పెట్టి ప్రమాదం కు చోటు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు

విశాలాంధ్ర-వెదురుకుప్పం:శ్రీరంగ రాజపురం మండలం లోని 49 కొత్తపల్లి మిట్ట హై స్కూల్ ప్లస్ లో ఇంపాక్ట్ వ్యక్తిత్వ వికాస నిపు ణులు పబ్లిక్ పరీక్షలు వ్రాయబోయే ఇంటర్ మరియు టెన్త్ విద్యార్థులకు ఎగ్జామ్ ఫోబియా పోగొట్టడానికి తరగతులు నిర్వహించడం జరిగింది. మంగళవారం ఈ కార్యక్రమం ప్రధానాచార్యులు ఎస్.శాంతి అధ్యక్షతన ఇంపాక్ట్ వ్యక్తిత్వ వికాస నిపుణులు వైయస్ రావు, విద్యావతి,బి గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు చదువు పట్ల, ధ్యాస పెట్టుకుని తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా గమ్యాన్ని నిర్ణయించుకుని కష్టమైన అంశాలను చాకచక్యంతో చదివలన్నారు. ధారణ శక్తిని పెంపొందించుకుని విద్యా వనరులను ఉపయోగించుకుని ప్రయోజకులు కావలెనని సోదాహం ణలుగా వివరించి చెప్పారు.సమస్యలను అధిగమించడానికి చిన్న చిన్న టెక్నిక్లను ఉపయోగించి కష్టాన్ని ఇష్టంగా భావించి చదువు పైన ధ్యాస పెంచుకోవాలని వారు తెలిపారు.పబ్లిక్ పరీక్షలలో ఎక్కువ మార్కులు పొందడానికి తగిన సూచనలు సలహాలుఇచ్చారు.అనంతరం పాఠశాల పిల్లలు,ఉపాధ్యాయులు రెడ్డప్ప నాయుడు, ధనంజయులు,షన్ముగం, షౌకత్ ఆలీ,డాక్టర్ బండి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు,గోవర్ధన్ రెడ్డి, ఉమామహేశ్వరి,వాణీ, ఉదయ్ ఉదయ్ చండీ ప్రసాద్ లు వారిని దుస్సాలువులతో పూలమాలలతో సత్కరించారు.

నిరాశ్రయులకు అండగా ఉంటాం : కమిషనర్

విశాలాంధ్ర -చిత్తూరు : నగరంలోని నిరాశ్రయులకు అండగా ఉంటామని, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ అరుణ చెప్పారు. మంగళవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సపోర్ట్ సంస్థ నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల కేంద్రంలో అంతర్జాతీయ నిరాశ్రయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిరాశ్రయులు సంతోషంగా జీవితం గడపాలని, ఇందుకు అవసరమైన నైతిక మద్దతు అందించడం జరుగుతుందన్నారు. నిరాశ్రయుల కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు వారి అర్హతల మేరకు రేషన్ కార్డులు, పింఛన్లు, ఆధార్ కార్డులను మంజూరు చేయించారు. బట్టలు పంపిణీ చేశారు. వృద్ధులు తమ వస్తువులను భద్రంగా ఉంచుకోవడానికి వీలుగా ఇనుప పెట్టెలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం భోజనం పెట్టారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఎంఎం గోపి, సపోర్ట్ సంస్థ ప్రతినిధి జోసెఫ్ రాజు పాల్గొన్నారు.

పాతపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: మండలంలోని పాతపేట గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమం సర్పంచ్ మమతా రవిచంద్ర ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సురక్ష కార్యక్రమంలో 275 మంది గర్భవతులు, బాలింతలు ,చిన్న పిల్లలకు బీపీ ,షుగర్ ,వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేయడం జరిగినది. మొత్తం 19 మందిని మెరుగైన వైద్యం కోసం రేఫర్ చేసినట్టుడాక్టర్ విజయచంద్రన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆరో ఓ గురువి రెడ్డి,సెక్రెటరీ రాజశేఖర్,ఎంపీటీసీ సురేష్ బాబు ,ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి, సూపర్వైజర్లు, సిహెచ్ వోలు ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో ప్రార్థనలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా జీడి నెల్లూరు వర్గం కార్వేటినగరం మండలం ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని చంద్రబాబు అక్రమ అరెస్టు ను ఖండిస్తూ ప్రార్థనలు చేశారు. త్వరగా బాబుకు బెయిల్ రావాలని సుప్రీంకోర్టులో ఉన్న క్యాష్ పిటిషన్ కొట్టివేయాలని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో జీడి నెల్లూరు నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు టి నౌషాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు జగన్నాథం, టిడిపి సీనియర్ నాయకులు కే వాసుదేవ రెడ్డి, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ తిరుమల నాథ్, జీడి నెల్లూరు బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్, పార్లమెంట్ మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చందాని, నాయకులు జిలాని భాష, యాకూబ్ ఇర్ఫాన్, మహవుద్దీన్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సోమల : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలును సోమల బస్ స్టాండ్ వద్ద నిర్వహించనున్నారు.అందులో భాగంగా సింగిల్ విండో అధ్యక్షుడు డా.వెంకటేశ్వర రావు చే అన్నదానకార్యక్రమం నిర్వహిస్తారని మండల వైకాపా అధ్యక్షుడు గంగాధర్ రాయల్ తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకలకు మండల ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు ,కన్వీనర్‌లు గృహసారధులు ,కార్యకర్తలు ,అభిమానులు పాల్గొనివిజయవంతం చేయాలని కోరారు.

ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత అవసరం

విశాలాంధ్ర - చిత్తూరు: మానసిక ప్రశాంతత ఉన్నప్పుడే మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించగలుగుతారని,జిల్లా న్యాయ సేవాధికార సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్ తెలిపారు. మంగళవారం మానసిక ఆరోగ్యదినోత్సవమునుపురస్కరించుకుని వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతిదేవి ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అరుణ్ కుమార్ సమక్షంలో అపోలో నర్సింగ్ స్టూడెంట్స్ ద్వారా ర్యాలీని జిల్లా న్యాయ సేవాధికార సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 10 వ తారీఖున మానసిక ఆరోగ్య దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, ఈ సంవత్సరం ఆరోగ్యం సార్వత్రిక మానవ హక్కుఅనే నినాదం తో ప్రజల ముందుకు వెళ్లడం జరుగు తుందన్నారు. యాంత్రిక జీవనంలో పెరుగుతున్న మానసికసమస్యలు, ఫోన్లు, లాప్టాప్లు, టీవీలతో ఎక్కువగా కాలక్షేపం చేయడం. మరోవైపు ఆశ , అత్యాశ పెరిగిపోయి జీవితంలో సంతృప్తి అనేది లేకుండా పోయిందని,తద్వారా టెన్షన్, డిప్రెషన్ అధికమయ్యాయని, మరోవైపురక్తపోటు ,మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులు పెరిగిపోతున్నాయని,ఆరోగ్యకర జీవన శైలి లేక వివిధ రకాల మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. మానసిక ప్రశాంతత ఉన్నప్పుడే మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించగలుగుతారని, మానసిక ఆరోగ్యం పై అవగాహన ప్రతి ఒక్కరికిఅవసరమని,కావున ప్రతి ఒక్కరూ తీసుకునే ఆహారం,పౌష్టికాహారంతో శరీరక దృఢత్వం తో పాటు మానసిక ఆరోగ్యంగా ఉంటారని, వివిధ రకాల చెడు అలవాటులను విడనాడాలని, ప్రతిరోజు శారీరక శ్రమ,వ్యాయామం ,నడక,యోగా ,ధ్యానం లాంటి వాటితో మానసిక ప్రశాంతం గా హాయిగా ఆనందంగా జీవించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్, డాక్టర్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

బంగారమ్మకు మొక్కులు తీర్చుకున్న

టిడిపి, జనసేన నాయకులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంలోని శ్రీ బంగార మ్మ ఆలయంలో మంగళవారం చంద్ర బాబు నాయుడు త్వరగా విడుదల కావాలని తెలుగు తమ్ముళ్లు ,జనసేన నాయకులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి నూట వక్క కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జనసేన ఇన్చార్జి కొన్న యుగంధర్ మాట్లాడుతూ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడి నెల్లూరు బిసి సంఘ అధ్యక్షులు రవి యాదవ్, సీనియర్ టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, పట్టణ అధ్యక్షులు జగన్నాథం, హేమంత్ రెడ్డి, శేషాద్రి, శోభన్ బాబు, దాము, కృష్ణంరాజు, నౌషాద్ పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర- ఎర్రావారిపాలెం : ఎర్రావారిపాలెం మండలం చింతగుంట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామప్రజలకు నిపుణులైన 9 మంది డాక్టర్లు మరియు సుమారు 60 మంది వైద్య పర్యవేక్షకుల పరివేక్షణలో సుమారు 150 మంది వైద్య పరిక్షలు చేయించుకొన్నరని అలాగే ప్రజల యొక్క ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని అలాగే ఆరోగ్య సమస్యలు వున్న వారికి వెంటనే అవసరమైన టాబ్లెటులు మరియు మందులు అందజేశామని అలాగే 17 మందికి కంటి అద్దాలు అందజేశమని అలాగే గ్రామంలో వున్న గర్భిని స్త్రీలకు పౌష్టిక ఆహార పదార్థాలను అందజేశమని కంచన లోకేశ్వర్ (బాబి) తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యర్రావారిపాలెం అమర్ నాథ్, డాక్టర్లు కృష్ణచైతన్య ,ఆర్. శివకుమార్, హరిక, పంచాయితీ సెక్రటరీ మునీశ్వరి, చింతగుంట సర్పంచ్ కె. విజయ లక్ష్మి, మాజీ సర్పంచ్ కంచన లోకేష్ సచివాలయ కన్వీనియర్ రెడ్డిచెర్ల నరేష్ బాబు, ఫి ఫీల్డ్ అసిస్టెంట్ జి.రమేష్ , యన్.ధనంజయ సచివాలయ వాలంటార్లు గృహ సారథులు పాల్గొన్నారు.

భాకరాపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర- చిన్నగొట్టిగల్లు : చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట హెచ్‌డిఎస్ హాస్పిటల్ నందు జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో విజయవంతంగా జరిగింది. భాకరాపేట ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉంటే ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎంపిపి బలం యుగంధర్ రెడ్డి, భాకరాపేట సర్పంచ్ సాకిరి భూపాల్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రజలకు ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశికళ వైద్యాధికారి తేజస్విని పాల్గొన్నారు.

బాబు కోసం కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర - రామకుప్పం : మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ పాత మసీదు వీధి సంత గేటు పరిసరాల ప్రజలకు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సలాం సాబ్ రామకృష్ణప్ప తదితరులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాల లో భాగంగా మండల కేంద్రంలో ప్రజలకు కరపత్రాల ద్వారా అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు కార్యక్రమం లో మహ్మద్ రఫీ, సుబ్రహ్మణ్యం, బాల రాజు, ఆదిల్ బాషా, శంకర్, షఫీ సాబ్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - పాకాల : పాకాల పట్టణంలోని లయన్స్ క్లబ్ ప్లాటినం ఆధ్వర్యం లో మంగళవారం దామలచెరువు, పూతలపట్టు మండలం పాటూరు లోని వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ వారు అన్నదానం నిర్వహించడం పట్ల ఆశ్రమంలోని వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు విజయ్ బాబు, సభ్యులు ఆర్‌వి ప్రసాద్, ధనంజయ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

విశాలాంధ్ర-కార్వేటినగరం : ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బాలమృతంతో తయారుచేసిన అనేక రకాల పిండి వంటలు తయారు చేసిన వాటిని డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి ఎంపీపీ లతబాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ,ఉప సర్పంచ్ శాంతిశేషాద్రి, డిటి లక్ష్మీపతి తదితరులు వాటిని పరిశీలించి రుచి చేశారు. అన్ని రకాల పిండి వంటలు బాగుందన్నారు.

కార్యకర్త మృతి చెందడంతో

కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని బందార్ల పల్లి పంచాయతీ బగళనత్తం గ్రామానికి చెందిన వడ్డే సుబ్బన్న అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ ఆదేశాల మేరకు బందార్ల పల్లి పంచాయతీ సర్పంచ్ రాజగోపాల్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి పది వేల రూపాయల నగదును వారికి అందజేయడం జరుగింది కార్యక్రమంలో కేశవరెడ్డి పాల్గొన్నారు

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

విశాలాంధ్ర-పలమనేరు : సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ పి .శ్రీనివాసరావు ఆధ్వర్యం లో పలమనేరు పట్టణ సమీపంలో ఉన్న నడింపల్లి గ్రామంలో రిమర్స్ లో పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకున్నారు. న్యాయవాదులు భాస్కర్ మరియు అరిపుల్ల ఖాన్ ఆర్‌ఐ ఎంఆర్ఎస్ సంస్థ ప్రిన్సిపాల్ గాయత్రి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మానసిక వికలాంగులకు పెడుతున్న భోజనం, వసతి ఆరోగ్యం పై ఆరా తీశారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పిల్లలకు పండ్లు బిస్కెట్లు పంచిపెట్టారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

యల్లంపాటి కోటేశ్వరబాబు దాతృత్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు మంగళవారం పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శ్రీకాళహస్తి శివారులో గల రాజీవ్ నగర్ కు చెందిన పార్వతమ్మ కుమారుడు ఈశ్వరయ్య ఇటీవల తెలుగుగంగ కాలనీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కూలీ చేసి కుటుంబాన్ని పోషించే ఈశ్వరయ్య ప్రమాదం కారణంగా మంచాన పడటంతో వారు ఇబ్బందెలె పదాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న యల్లంపాటి కోటేశ్వరబాబు రాజీవ్ నగర్‌కు వెళ్లి పార్వతమ్మ, ఈశ్వరయ్యను పరామర్శించారు. అదేవిధంగా బియ్యం, నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేశారు. తమకు సాయం చేసిన కోటేశ్వరబాబుకు ఈశ్వరయ్య, పార్వతమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సహాయం అందించిన కౌన్సిలర్

విశాలాంధ్ర - వెంకటగిరి: 14 వ వార్డు నరసింహరావు వీధి నందు నివసిస్తున్న పరుచూరి భరత్ కుమార్ కిడ్నీ వ్యాధి సమస్యతో ఈనెల 8వ తేదీ మరణించారు. వారికి వైయస్సార్ బీమా పథకం కింద మొదటి విడతగా 14 వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య అధ్వర్యంలో పదివేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించారు. మిగిలిన 90 వేల రూపాయలు నామిని యొక్క అకౌంట్లో కావలసిన డాక్యుమెంట్లను సచివాలయం నందు సమర్పించిన పిమ్మట నేరుగా వారి అకౌంట్ జమ చేయడం జరుగుతుందన్నారు. వైయస్సార్ బీమా పథకం కింద ఆర్థిక సహాయాన్ని అందించినందుకు వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కుటుంబసభ్యులతో పాటు 14 వ వార్డు ప్రజలు వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు .

చంద్రబాబు కోసం ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నైపుణ్యాభివృద్ధి కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుకుంటూ శ్రీకాళహస్తిలో ముస్లిం నేతలు మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని చేపల మార్కెట్ సమీపంలో గల చిన్న మసీదులో ఈ ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం నేతలు మాట్లాడుతూ చంద్రబాబు కోసం జోహార్ నమాజులో దువా నిర్వహించామని తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తొందరగా విడుదల కావాలని ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించినట్లు వారు తెలిపారు. జగన్ కు సద్బుద్ధి ప్రసాదించాలని వారు అల్లాను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షఫీ, పట్టణ మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కరీం, పార్లమెంటు మైనారిటీ అధికార ప్రతినిధి ఎం ఖలీల్ భాషా, పార్లమెంటు మైనారిటీ కార్యనిర్వహక కార్యదర్శి అస్మత్, మాజీ కౌన్సిలర్ బషీర్, కో-ఆపరేటివ్ మాజీ బ్యాంక్ డైరెక్టర్ ఖాదర్ భాషా, నియోజకవర్గ మైనారిటీ ప్రధాన కార్యదర్శి సీఎస్ మస్తాన్. మైనారిటీ నాయకులు ముజీబ్, మీర్జా, ఫక్రుద్దీన్, షఫీ, ఆరిఫ్, హుస్సేన్, జాకీర్, రఫీ, ఆఫ్రిత్, సిద్దికే, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

విశాలాంధ్ర - నారాయణవనం :నారాయణ వనం మండల కేంద్రంలోని నారాయణవనం స్థానిక తస ఫుల్ ప్రోడక్ట్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీలో కళాశాల విద్యార్థులు పారిశ్రామిక సందర్శన కామర్స్ అధ్యాపకులు డాక్టర్. జి. తిరుమలయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్ర మంలో పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెర్డ్ బీకాం విద్యార్థులు పారిశ్రామిక సందర్శన చేశారు. మంగళవారం కళాశాలల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో బీకాం థర్డ్ ఇయర్ విద్యార్థులకు క్షేత్ర అనుభవం కొరకు నారాయణ వనం సమీపంలోని తస ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించారు. పాట గ్రంథాలలో చదివిన అంశాలు ప్రాక్టికల్ గా నిజ జీవితంలో. బయట వాతావరణం లో యంత్రాలు పనిచేయు తీరు. కంపెనీ మేనేజర్ల అనుభవ తదితర అంశాల పట్ల విద్యార్థిని విద్యార్థులు అవగాహన కల్పించారు. కంపెనీ ప్లాట్ మేనేజర్ ఎం. మురుగేష్ మాట్లాడుతూ పరిసరాలలో గల ఉద్యోగ అవకాశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి తిరుమలయ్య . డాక్టర్.ఏ.దేవకి.డాక్టర్. వి.వాసవి.డాక్టర్.జి. గంగయ్య.లక్ష్మి.జ్యోతి. తదితర అధ్య పక్షులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన అంతరిక్ష వారోత్సవాలు

- షార్ లోసౌండింగ్ రాకెట్ ప్రయోగం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నాలుగవ తేదీ నుండి పదవ తేదీ వరకు అంతరిక్ష వారోత్సవాలను ఇస్రో శాస్త్రవేత్తలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర తమిళనాడు పలు ప్రాంతాలలో ఈ ఉత్సవాలను నిర్వహించారు. ఆ ఆ ప్రాంతాలలో ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేశారు. రాజమండ్రిలో 29300, కర్నూల్లో 20743, వైజాగ్లో 22700, తిరుచిలో 10902, కోయంబత్తూర్ లో 15000, విల్లిపురంలో 24864, పూరీలో 15300, శ్రీహరికోట మరియు తిరుపతిలో 11703 విద్యార్థులు మొత్తం 1,50, 512 మంది విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాలైన పోటీ పరీక్షల్లో 35453 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో గెలుపొందిన వారికి ఇస్రో శాస్త్రవేత్తలు ప్రశంసా పత్రము జ్ఞాపికన అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ టి. రామస్వామి విచ్చేశారు. షార్ డైరెక్టర్ రాజరాజన్ పాల్గొన్నారు. పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎం ఆర్ కే ఆడిటోరియం నందు ముఖ్య అతిథులు చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. అనంతరం విద్యార్థులు వీక్షించేందుకు సౌండింగ్ రాకెట్ను ప్రయోగించారు. ఈ కార్యక్రమంలో . సెందిల్ కుమార్, గోపికృష్ణ ఇస్రో శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీకళాశాలను పరిశీలించిన నాక్ బృందం



విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మంగళవారం ఎన్ ఏ ఏ సి (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) బృందం పరిశీలించింది. ఉన్నత విద్యసంస్థల జాతీయ మందింపు , గుర్తింపు సంస్థ మూడవదశ గుర్తింపునకు నాక్ బృందం కళాశాలకు సోమవారం చేరుకుంది. సోమవారం, మంగళవారం రెండు రోజులు పాటు ఈ పరిశీలన కొనసాగింది. ముగ్గురుసభ్యుల నాక్ బృందం నందు మీరట్ నగరం నందుగల చౌదరి చరణ్ సింగ్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య విమల, తిరుచ్చి పట్టణం నందుగల భారతి దాసన్ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ ఆచార్య శ్రీనివాస రాఘవన్,ముంబాయి నగరంనుంచి సమన్వయకర్త,ఆచార్య శ్రీధర్ శెట్టి ఉన్నారు. వీరు గత 5 సంవత్సరాలకాలంలో కళాశాలనందు విద్యార్థుల ప్రవేశం, ఉత్తీర్ణతశాతం, పరిశీలించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ మౌలికసౌకర్యాలు త్రాగునీరు, మరుగుదొడ్లు, క్రీడామైదానం, క్రీడాపరికరాలు,వ్యాయమశాల,గ్రంధాలయం,ప్రయోగశాలలు,తరగతిగదులు పరిశీలించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించిచేసే భోధన,పరిశోధన, ఇంటర్నెట్ సేవలు,ఎన్.సి.సి,, ఎన్.ఎస్.ఎస్.,జే.కే.సీ. మొదలగు విభాగాలను పరిశీలించి పలుఅంశాలపై ప్రశ్నించారు.విద్యార్థుల తల్లితండ్రులు, పూర్వ విద్యార్థులుతో కలసి కళాశాల ప్రగతి గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూధనవర్మ మాట్లాడుతూ మంచి గ్రేడ్ కొరకు అందరూ కృషిచేశామని అన్నారు. ఈ మూడవదశ గుర్తింపులో తమ కళాశాలకు మంచి గ్రేడ్ పొందగలం అని విశ్వాసం వ్యక్తం చేశారు.

కరపత్రాలు పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

విశాలాంధ్ర - వెంకటగిరి : జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ కు నిరసనగాబాబు తోడుగా మేము సైతం అని.. మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు వెంకటగిరి పట్టణములో శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ దేవస్థానం వద్ద శ్రీ నారా చంద్రబాబు నాయుడు త్వరగా ప్రజాక్షేత్రంలో కి వచ్చి తన సేవలు ప్రజలకు అంధించి ఆంధ్రప్రదేశ్ లో ఈ సైకో పాలన నుండి విముక్తి ప్రసాదించి చంద్రన్న పాలనలో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి జరగాలని ప్రత్యేక పూజలు నిర్వహించి పుర వీధులలో బాబుతో నేను అనే కరపత్రాలను పంచిపెట్టిన వెంకటగిరి పట్టణ, రూరల్ తెలుగుదేశం శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలతో పాటు వైద్యం:ఎమ్మెల్సీ సిపాయి

ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండండి: మేయర్ శిరీష

విశాలాంధ్ర -తిరుపతి : ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా చేయడమే జగనన్న లక్ష్యం అందులో భాగంగా గత వారం నుండి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్ నిర్వహిస్తున్నామని నగర మేయర్ డాక్టర్ శిరీష అన్నారు.తిరుపతి నగరపాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం తెలిపారు. తిరుపతి నగరపాల సంస్థ పరిధిలోని మంగళవారం ఉదయం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు గాంధీ ట్రస్ట్ భవన్ వద్ద ఏర్పాటుచేసిన అర్బన్ హెల్త్ సెంటర్ 23,24 డివిజన్ ప్రకాశం రోడ్డు, ఇందిరానగర్, ఎల్.ఐ.సి రోడ్డు సంబంధించిన ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో పాల్గొని అన్ని పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు.ప్రతి ఇంటికి వాలంటీర్లు,ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది వచ్చి పరీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పం అన్నారు. ఆరోగ్య సమస్యలు ఎవరికైనా ఉంటే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్య సురక్ష శిబిరంలో వచ్చి వైద్యము పొందవచ్చు అని తెలిపారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైద్యం కోసం పేదవాళ్లు అప్పుల పాలయ్యే పరిస్థితి రాకూడదని, ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లో పాల్గొని అన్ని పరీక్షలు చేయించుకుని, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వారికి అవసరమైన చికిత్స అందిస్తామని తెలిపారు.యం.హెచ్.ఓ మాట్లాడుతూ ఈ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలు నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య సురక్ష శిబిరంలో మంగళవారం నిర్వహించిన క్యాంపులో 1147 మంది సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. వీరందరికీ జగనన్న ఆరోగ్య సురక్ష కింద ఉచితంగా మందులు పంపిణీ చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక ఆరోగ్యాధికారి డాక్టర్ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర రెడ్డి, సూపర్డెంట్ రవి, డి.ఈ. రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

16 నుండి ఈవీఎంల ఫస్ట్ లెవెల్ పరిశీలన: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఈనెల 16 నుండి ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ (ఎఫ్.ఎల్.సి) కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అన్నారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ ఎస్ ఎస్ ఆర్ 2024 పై సమావేశమయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల పనితీరుకు సంబంధించి ఎఫ్.ఎల్.సి అన్నది ఓటింగ్ యంత్రాల అనుసంధానం చాలా ముఖ్యమైన అంశం రాజకీయ పార్టీల భాగస్వామ్యం ఎంతో కీలకం. కాబట్టి ఆయా పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొన్నాల్సి ఉందన్నారు. ఎ టి పి అనుసందా ప్రక్రియ జరుగుతున్న విషయం మీకు తెలుసు అన్నారు. ఈ నెల 16 నుండి రేణిగుంట వేర్ హౌసింగ్ కాంపౌడ్ నందు గల ఈవిఎం గొడౌన్లో ఓటింగ్ యంత్రాల అనుసంధానం అంటే కంట్రోల్ యూనిట్ , బ్యాలెట్ యూనిట్ , వి వి పాట్ అనుసంధానం చేపట్టి ఓటింగ్ బటన్ల పరిశీలన, ప్రింట్ స్లీప్ ల పరిశీలన చేయాలని అన్నారు. జిల్లాకు ఇప్పటివరకు బ్యాలెట్ యూనిట్లు 6780, కంట్రోల్ యూనిట్లు 4270, వివి పాట్ లు 6450 అంది స్కానింగ్ చేపట్టామని తెలిపారు. డిఫెక్టివ్ ఈవీఎంల వివరాలు కూడా రాజకీయ పార్టీలకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈవీఎంల ఎఫ్ఎల్ సి తర్వాత రాండమైజేషన్ చేస్తామని, వాటి భద్రత అంశంలో ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల మేరకు రాజకీయ పార్టీల సమక్షంలో సీల్ వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్ఓలు , అధికారులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులచే కరపత్రాలు పంపిణి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం, మన్నసముద్రం పంచాయతీలో బాబుతో నేను కార్యక్రమాన్ని స్థానిక సీనియర్ నాయకులు, బూత్ కమిటీ కన్వీనర్ సదా శంకర్ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌ఛార్జి రెడ్డివారి గురవారెడ్డి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, చంద్రబాబు నాయుడు అభిమానులు ఇంటింటి కి వెళ్లి బాబు ని ఏ విధంగా అక్రమ కేసుల్లో ఇరికించి, ఈ వైసీపీ ప్రభుత్వం సైకో పరిపాలనలో ఏ విధంగా జైల్లో నిర్బంధించారో వివరిస్తూ కరపత్రాన్ని పంచిపెట్టారు. ఆటవిక ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించడం జరిగింది. 9261292612 మిస్డ్ కాల్ ఇప్పిస్తూ బాబు అరెస్టును ప్రతి ఒక్కరు ఖండించాలని, గత 32 రోజుల నుంచి ఈ ఒక్క సైకో ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును అరెస్ట్ చేసి జైల్లో పెట్టిన విధానాన్ని ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌ఛార్జి రెడ్డి వారి గురువారెడ్డితో పాటు పార్టీనాయకులు సదా శంకర్, మాజీ సర్పంచ్ వెంకట ముని, నారాయణ శెట్టి, వెంకట ముని రెడ్డి, సుబ్బరాయుడు, లోకేష్, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలియజేశారు.

సంవత్సరాలు గడుస్తున్నా మార్చని విఒ లీడర్స్

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : అంబూరు గ్రామ పంచాయతీ నందు సంవత్సరాలు గడుస్తున్నా వి.ఒ. లీడర్స్ ని మార్చకుండా కొనసాగిస్తున్నారు. వెలుగు మండల సమైఖ్య రూల్స్ ప్రకారం మూడు సంవత్సరాలు కి ఒకసారి జనరల్ బాడీ సమావేశం నిర్వహించి కొత్త గ్రామ సంఘం లీడర్స్ ని ఎన్నుకోవాలి అది కూడా గ్రూప్ లీడర్స్ గా ఉన్న వారిని మాత్రమే ఎన్నుకోవాలి కానీ ఈ ముగ్గురు అద్దూరు రామాచెల్లమ్మ ప్రెసిడెంట్ వంక వనమ్మ కార్యదర్శి వంక నవనీతమ్మ కోశాధికారి ని మాత్రమే ఉంచి ఉన్నారు వి ఓ లీడర్స్ ఉండాలి అంటే గ్రూప్ నందు మొదటి లీడర్ గా ఉండాలి.ఈ ముగ్గురు కూడా గ్రూప్ లీడర్స్ కాదు ఎందుకు ఈ ముగ్గురనే ఉంచి ఉన్నారో ఎవరికీ అర్థం కావడం లేదు అదే విధంగా గ్రామం లొ సంఘ మిత్ర ని కూడా జనరల్ బాడీ నిర్వహించకుండా అధికార పార్టీ లీడర్స్ ద్వారా నేరుగా ఆన్లైన్ నందు పేరు నమోదు చేశారు.గ్రామ సంఘం పొదుపులు వసూలు చేస్తున్నారు కానీ అవి బ్యాంకు నందు జమ చేస్తున్నారా లేదా అనేది తెలియడం లేదు అని గ్రూప్ సభ్యులు వాపోతున్నారు.ఎస్ హెచ్ జి బుక్స్ గ్రామ సంఘం బుక్స్ కూడా నిర్వహిస్తున్నారా లేదా అనేది తెలియడం లేదు. ఇంకనుంచి అయినా అధికారులు దీని మీద చొరవ తీసుకోవాలని గ్రూప్ సభ్యులు తెలియచేసారు

కోస్టా కాఫీకి పెరుగుతున్న ఆదరణ

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ప్రముఖ వాణిజ్య పానీయాల కంపెనీ కోకా-కోలా కాఫీ బ్రాండ్ కు వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని జీఎం వినయ్ నాయర్ తెలిపారు, మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కోస్టా కాఫీ 2005లో భారత మార్కెట్‌లోకి ప్రవేశించి, న్యూఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో తన ప్రారంభ కేఫ్‌ను ప్రారంభించింది, గత సంవత్సరం, దేవయాని ఇంటర్నేషనల్ సహకారంతో, కోస్టా కాఫీ భారతదేశంలో తన ప్రయాణాన్ని ప్రారంభించి, సుమారు 60 స్టోర్లను ఏర్పాటు చేసిందన్నారు, కోస్టా కాఫీ దేశంలోని టాప్ 8-10 నగరాల్లో కొత్త స్టోర్‌లను ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. విమానాశ్రయాలు, హైవేలు, ఆరోగ్య సంరక్షణలో ప్రత్యేక ఛానెల్‌లను ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. మారుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా ఈ డైనమిక్ కాఫీ సంస్కృతిని ప్రోత్సహిస్తు,. కాఫీ ప్రియుల మనలను పొందుతూ తమ మార్కెట్ ను మరింత విస్తరింప చేస్తామని వెల్లడించారు. తమ ప్రయత్నాన్ని వినియోగదారులు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన కళ్ల నిర్వహణలో సమతుల్య పోషకాహార పాత్ర

విశాలాంధ్ర - తిరుపతి : గ్లోబల్ హెల్త్ అండ్ వెల్నెస్ కంపెనీ, హెర్బాలైఫ్ ఇండియా కంటి ఆరోగ్యానికి తోడ్పడేందుకు "ఆక్యులర్ డిఫెన్స్" ఉత్పత్తిని విడుదల చేసిందనీ హెర్బాలైఫ్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ ఖన్నా తెలిపారు. టార్గెటెడ్ వెల్నెస్ సొల్యూషన్లను అభివృద్ధి చేయడంపై కంపెనీ లక్ష్యం ప్రధానంగా వెల్లడించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం, 80 శాతం దృష్టి నష్టం నివారించదగినది లేదా చికిత్స చేయ తగినదని అంచనా వేయబడిందన్నారు. అక్టోబరు 12న మనం ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ, సమతుల్య పోషణ, కంటి ఆరోగ్యం మధ్య సంబంధాన్ని అన్వేషించడానికి ఇది సరైన సందర్భమన్నారు.

బొప్పరాజుపల్లిలో ఉద్రిక్తత

నా బిడ్డ మృతికి కారకులు వారే

తల్లి మీరాబాయి ఆవేదన-మృతదేహంతో నిందితుడి ఇంటిముందు ధర్నా

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలం, బొప్పరాజు పల్లెలో ఉద్రిక్తత నెలకొంది.తన బిడ్డ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఓ తల్లి గ్రామస్థులతో కలిసి ధర్నా చేపట్టింది. ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్ 5వ తేదీ రాత్రి రెండు వర్గాల మధ్య పిల్లల విషయంలో గొడవ తలెత్తింది. సైకిల్ తొక్కుతున్న మహమ్మద్ రఫీ కుమారుడిని సిద్దిక్ దుర్భాషలాడాడు. దీంతో మహమ్మద్ రఫీకి సిద్దిక్ లు ఘర్షణ పడ్డారు. సిద్దిక్ కర్రతో మహమ్మద్ రఫీ తలపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన రఫీని గ్రామస్తులు స్విమ్స్ హాస్పిటల్ కు తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదుతో సిద్దిక్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. అయితే మహమ్మద్ రఫీ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. దీంతో పార్టీలకు అతీతంగా గ్రామస్తులంతా ఏకమైయ్యారు. మహమ్మద్ రఫీ కుటుంబానికి న్యాయం చేయాలని మృతదేహంతో సిద్దిక్ ఇంటిని చుట్టుముట్టారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో గ్రామస్తులకు పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. గ్రామ పెద్దలు పోలీసులతో చర్చిస్తున్నారు. న్యాయం జరిగేంతవరకు మృతదేహాన్ని తరలించేది లేదని గ్రామస్తులు భీష్మించుకున్నారు.

ఆలయంలో తెలుగుదేశం నాయకుల పూజలు

విశాలాంధ్ర - చిల్లకూరు : తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం, చిల్లకూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మండలపార్టీ అధ్యక్షుడు ఉఛ్చూరు వెంకటేశ్వరరెడ్డి, ప్రధానకార్యదర్శి నేలటూరు చిరంజీవిల ఆధ్వర్యంలో మంగళవారం కలవకొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు వ్యతిరేకిస్తూ, త్వరగా న్యాయస్థానం లో బెయిల్, అక్రమ కేసు నుండి బయటకు రావాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల తెలుగుదేశం నాయకులు అందరూ ఐకమత్యంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టు దారుణం

- నిర్దోషి గా విడుదల కావాలని పూజలు

విశాలాంధ్ర -బాలాయపల్లి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు రావాలని మంగళ వారం మండల కేంద్రంలో ఉన్న రామాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మస్తాన్ నాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీహరి,సత్యం నాయుడు ఆధ్వర్యంలో రామాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుడు ఉన్నాడు నిజం నిలకడగా బయట పడుతుందన్నారు.అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లూరు మోహన్ నాయుడు,చిత్తూరు ఈశ్వయ్య,జడపల్లి కోటేశ్వరరావు, కాట్రగుంట మురళి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జాటోత్ భాస్కర్ కు సన్మానం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: టీటీడీ ఎస్సీ - ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా నిత్యం ఉద్యోగులు, భక్తుల సేవల్లో బిజీగా ఉండే జాటోత్ భాస్కర్ ను కేంద్ర మాజీ మంత్రి చౌహాన్ అఖిల భారత బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడుగా నియమించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం టీటీడీ పరిపాలన భవనంలో టీటీడీ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు టీటీడీ హౌసింగ్ సొసైటీ చైర్మన్ గంపల వెంకట రమణారెడ్డి, టీటీడీ ఎస్.డబ్ల్యు.యు.ఎఫ్ కార్యదర్శి గోల్కొండ వెంకటేశం, అధ్యక్షుడు నాగార్జున, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రసాద్ రావు, మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు కట్టమంచి ఇందిర, కార్యదర్శి సామిరెడ్డి కల్పన, వాసు, రామచంద్రయ్య, గుణశేఖర్, కృష్ణమూర్తి, సురేష్, భాస్కర్, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చిట్టమూరు : మండల పరిధిలోని మల్లాంలో వెలసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మండల టిడిపి కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల కావాలని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దయతో కరుణా కటాక్షాలు ఇవ్వాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి, 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల సభ్యులు మారం రెడ్డి జనార్దన్ రెడ్డి, నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సునీల్ రెడ్డి,బీసీ నాయకులు కస్తూరయ్య,హరినాథ్ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నరావు,బురదగల్లి మాజీ సర్పంచ్ ఎర్రబోతు సుబ్రమణ్యం పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం ఆంజనేయస్వామికి పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి త్వరగా విడుదల కావాలని కోరుతూ ఏర్పేడు మండల కేంద్రంలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజలు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ఎంతో పవిత్రమైన తమలపాకులు మాలను సమర్పించి గర్భాలయం ముందు కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు ఇచ్చారు. చంద్రబాబునాయుడుకు సుప్రీంకోర్టులో అనుకూలమైన తీర్పు రావాలని వారు కోరుకున్నారు. అదేవిధంగా చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యం వారికి ఉండాలని ఆంజనేయస్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నైనారు పొన్నారావు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎం సూర్యనారాయణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం, కటారి నరసింహులు, మస్తాన్ నాయుడు, నిరంజన్, బొమ్మినేటి రమణయ్య, సదా శంకర్, గోల్డ్ మాన్ నాయుడు, బాలాజీ, నారాయణ శెట్టి పాల్గొన్నారు.

కానూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర -పెళ్ళకూరు: మండలంలోని కానూరు గ్రామం నందు జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ సుధారాణి, పెన్నేపల్లి గ్రామ సర్పంచ్ కుదిరి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు కార్యాలయంలో అనేక రకాల డాక్టర్ల చేత వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, వారికి కావాల్సిన మందులను క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు మాట్లాడుచూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొనూ హెల్త్ క్లినిక్లు, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్యశ్రీ క్యాంపుల్లో అనేక రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ రూప సాయి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ టి కే ఉమా, యుఒపిఆర్డి విజయలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,వైయస్సార్సీపినాయకులు పాల్గొన్నారు.

మినీ గురుకులంలో సామూహిక జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండవ పట్టణంలోని మినీ గురుకులంలో మంగళవారం శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ డిఆర్ యు సిసి సభ్యులు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ శ్యామసుందరరావు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన వెల్ఫేర్ రెసిడెన్షియల్ మినీ గురుకులంలో సామూహిక జన్మదిన వేడుకలను పురస్కరించుకొని 10 మంది విద్యార్థినుల భారీ కేక్ ను కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్టోబర్ నెల నుండి ఏడాదిపాటు విద్యార్థునులు చదువులో జనరల్ నాలెడ్జి వృద్ధి కొరకు న్యూస్ పేపర్ ను కూడా ఏర్పాటు చేశామన్నారు. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ చిన్నతనం నుండే నిర్దిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకొని మంచి ఉన్నతంగా ఋూదగాలని ఆకాంక్షించారు. రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్షుడు సనత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలని తెలిపారు. రోటరీ క్లబ్ వెస్ట్ మాజీ అధ్యక్షుడు ధనంజయ రెడ్డి మాట్లాడుతూ మినీ గురుకులంలో ఉన్న విద్యార్థునులు అందరూ బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ సిద్దారెడ్డి, తిరుపతి జిల్లా ట్రిబుల్ వెల్ఫేర్ ఆఫీసర్ సూర్యనారాయణ, మినీ గురుకులం హెడ్ మాస్టర్ మేరీ ప్రియత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెయిన్‌బో విద్యార్థులు జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ

- రాష్ట్రస్థాయి పోటీలకు ప్రవేశం



విశాలాంధ్ర - రేణిగుంట : బాల బాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి కరాటే పోటీలలో రెయిన్బో విద్యార్థుల ఉత్తమ ప్రతిభ కనబర్చారని రెయిన్బో విద్యాసంస్థల అధినేత అతాఉల్ల ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ శ్రీనివాస స్పోర్ట్ కాంప్లెక్స్ తిరుపతిలో జరిగిన అండర్ 14, అండర్ 17 బాల బాలికల స్కూల్ ఫెడరేషన్ కరాటే జిల్లాస్థాయి పోటీల్లో రెయిన్బో విద్యాసంస్థ విద్యార్థులు శశాంక్ (8వ తరగతి) అండర్ 14, 70 కేజీ కేటగిరీలో గోల్డ్ మెడల్, సాజిద్ (9వ తరగతి) అండర్ 17, 70 కేజీ క్యాటగిరి గోల్డ్ మెడల్, శ్యామ్ నరసింహ (9 వ తరగతి) అండర్ 17, 66 కేజీ కేటగిరీలో గోల్డ్ మెడల్ ను సాధించి విశిష్టాత్మకమైన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రవేశం పొందారని తెలిపారు. ఈ ఘన విజయానికి నిరంతరంగా కృషి చేసిన విద్యార్థులకు వారికి శిక్షణ ఇచ్చిన మాస్టర్ కుమార్ షణ్ముగంను అభినందించారు. విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో చురుకుగా పాల్గొనవలసిన ఆవశ్యకతను తెలిపారు. విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ స్థానాలు సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.